

విద్యార్థినులకు మహిళా చట్టాలపై అవగాహన

విశాలాంధ్ర-గొలుగొండ : గొలుగొండ గ్రామంలోని కస్తూరిబా బాలికల పాఠశాల మరియు వొకేషనల్ కాలేజ్ విద్యార్థినులను ఉద్దేశించి, నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ , గొలుగొండ ఎస్ఐ రామారావు కలిసి విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు, ఫోక్సో (POCSO) కేసుల ప్రాముఖ్యత, బాల్యవివాహాల ప్రమాదాలు మరియు వాటిని నివారించే విధానాలపై విద్యార్థినులకు వివరణాత్మకంగా తెలియజేశారు. విద్యార్థినుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించారు. ఆడవారు అన్ని రంగాలలో మగవారితో సమానంగా ఇందులోనే తక్కువ కాదని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు ఆడవారికి సమస్యలు ఎదురైతే పోలీసుల సహాయం ఎలా పొందాలి అనే విషయంపై కూడా మార్గదర్శకత్వం ఇచ్చారు

కష్టాల కడలిలో మత్స్యకారులు

- ప్రాణాలు ఫణంగా పెట్టి చేపల వేట
- చేపల వేటకు వెళితేనే గాని పూట గడవదు
- పేరుకే మత్స్యశాఖ - ప్రయోజనం శూన్యం

నేడు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

విశాలాంధ్ర-అచ్యుతాపురం: ఉవ్వెత్తిన ఎగిసిపడే సముద్ర కెరటాలును చూస్తే ఎవరికైనా భయమేస్తుంది . కానీ వారికి సముద్ర కెరటాలను దాటితేనే కడుపునిండేది . కడుపు ఆకలి తీరడం కోసం భయంకర సముద్ర కెరటాలను చీల్చుకుంటూ చేపలవేట సాగించే సమయంలో జరగరానిది జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడాల్సిందే . చేపలు పడితే సరుకులు తెచ్చు కుంటారు. సముద్రంలోకి వేటకు వెళ్ళిన వారు తిరిగి వస్తారన్న గ్యారెంటీ లేని జీవనం సాగించే శ్రామికులే కడలి పుత్రులు మత్స్యకారులు .కోట్లాదిమంది ప్రజలకు పౌష్టికాహారం అందిస్తున్న మత్యకారులు నేడు కష్టాల వలలో చిక్కుకొని దిక్కుతోచని స్థితిలో విలవిలాడుతున్నారు . సముద్రతీరం కాలుష్య కోరల్లో చిక్కుకోవడంతో చేపల వేట లేక , తినడానికి తిండి లేక అర్థాకలితో అలమటిస్తూ దుర్భర జీవనం గడుపుతున్నారు . ప్రభుత్వాలు మారుతున్న మత్స్యకారుల తలరాతలు మారడం లేదు . మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫిషరీస్ సొసైటీలు దిష్టిబొమ్మలాగే మిగిలిపోయాయి . ఎస్టీలుగా గుర్తించి మా బ్రతుకులు మార్చండి మహాప్రభో అంటూ ప్రభుత్వాలు చుట్టూ తిరిగిన పట్టించుకునే నాధుడే లేడు జిల్లాలో అతిపెద్ద మత్స్యకార గ్రామమైన పూడిమడకలో గంగపుత్రులు వేటాడి తెచ్చిన చేపలతో పూడిమడక సముద్రతీరం కలకలాడుతూ ఉండేది . సెజ్ రాకతో పరిశ్రమల పైప్ లైన్ నుండి తీరంలో విడుదలవుతున్న విషపూరిత రసాయన వ్యర్థ జలాలు వలన మత్స్యసంపద నశించిపోతుందని మత్స్యకారులు వాపోతున్నారు. చేపల వేట సాగక , ఉపాధి లేక మత్స్యకారుల జీవనం దినదినగండంగా మారింది . దీంతో మత్స్య కారులు తమ కుటుంబాలను విడిచి వలస బాట పడుతున్నారు . వలస వెళ్లి సముద్రంలో వేటకు వెళ్లిన కొంతమంది మత్స్యకారులు అలల ఉధృతితో పడవ బోల్తాపడి వారి ప్రాణాలు కడలిలో కలిసి పోయాయి. 12 సంవత్సరాల క్రితం పూడి మడకలో డీజిల్ బంకు ఏర్పాటుతో సబ్సిడీ కల్పిస్తారని, నాణ్యమైన డీజిల్ అందుతుందని ఆశతో ఉన్న మత్స్యకారులకు నిరాశేఎదురైంది . ఇంకా మత్స్యకారులకు దరి చేరని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎన్నోఉన్నాయి. పరిశ్రమలలో ఉద్యోగాలతో తమ తలరాతలే మారిపోతాయి అనుకున్నా మత్స్యకారులకు నిరాశే ఎదురైంది. ఏపీఐఐసి ప్యాకేజీ చాలామందికి ఇప్పటివరకు అందక, అధికారుల చుట్టూ తిరుగుతున్న ప్రయోజనం కనిపించడం లేదని మత్స్యకారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని మత్స్యకారులు కోరుతున్నారు.

జాతీయ ఉత్తమ పంచాయితీ తరగంపూడిలో ఎమ్మెల్యే కొణతాల పర్యటన

- కోటిరూపాయాల నిధులు వినియోగంపై చర్చ
- గ్రామంలో సమస్యలను స్వయంగా పరిశీలన

విశాలాంధ్ర-అనకాపల్లి: మండలంలో జాతీయ ఉత్తమ పంచాయతీ తగరంపూడి గ్రామంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ గురువారం పర్యటించారు.ఉత్తమ పంచాయితీకి కేంద్రప్రభుత్వం కేటాయించిన కోటి రూపాయలు నిధులు వినియోగంపై స్థానిక ప్రజలు, పాలకవర్గం నాయకులతో చర్చించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం, పంచాయతీ ఆఫీస్, అంగన్వాడి కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు, గ్రామంలో రోడ్లు, శారద నది గట్లు ను విస్తృతంగా పర్య టించి సమస్య లను అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో పాడుబడిన బిల్డింగ్లో అంగన్వాడి పిల్లలు క్లాసులు జరగడం చూసి నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడి అధికారులను నాయకులతో సమీక్ష జరిపి నిధులను సద్వినియోగపరిచే విధంగా ఆదేశాలు ఇచ్చారు. గ్రామంలో వీధి దీపాలకు సోలార్ విద్యుత్తు వీధి దీపాలు ఏర్పాట్లు చేయాలని అధికారులును ఆదేశించారు అలాగే తగరంపూడి గ్రామ ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను విని, సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్. గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావు మాజీ జడ్పిటిసి భరత్ బాబు, పంచాయతీరాజ్ డిఇ వేణుగోపాల్ , ప్రాజెక్టర్ డిఈ శక్తి కుమారి, తహశీల్దార్ జి. ఆనంద్ , ఎంపీడీవో ఆశాజ్యోతి, జనసేన నాయకులు తుమ్మపాల ఎంపీటీసీ చదర నాగేశ్వరరావు ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి) గంగుపాం జగదీష్, బంటు రవి, అధికారులు రూపా, సుప్రియ, కొండమ్మ, హిమబిందు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కొత్త క్రిమినల్ చట్టాలపై ఎస్ఐ అవగాహన

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: విద్యార్థులు చట్టాల పై అవగాహన పెంచుకోవాలని మండలంలోని వడ్డాది నేషనల్ టాలెంట్ స్కూల్ విద్యార్థులకు కొత్త క్రిమినల్ చట్టాలపై స్థానిక ఎస్సై శ్రీనివాసరావు అవగాహన సదస్సులో భాగంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు, కార్మిక చట్టాలు, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. అదేవిధం గా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి విద్యార్థులంతా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామరాజు తోపాటు అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

గున్నెంపూడి లో అక్రమ మద్యం పట్టివేత...

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని గున్నెంపూడి గ్రామంలో గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్న సమాచారం మేరకు స్థానిక ఎస్సై శ్రీనివాసరావు సిబ్బందితో దాడి చేసి అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి వద్ద ఉన్న 50 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

టీడీపీ ఎస్సీ సెల్ మండల కమిటీని శ్రీనివాసరావు సత్కారం

విశాలాంధ్ర-కశింకోట : టీడీపీ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీని మండల టీడీపీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలు నూతన కమిటీ అధ్యక్షుడు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వేటి నాగరాజు కృషి చేయాలన్నారు.సబ్సిడీ రుణాలు నిరుద్యోగులకు అవకాశం కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వేటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ,మండల టీడీపీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావులు సూచనలు, సలహాలు పాటిస్తూ టీడీపీ పార్టీ బలోపేతానికి ఎస్సీ సెల్ కమిటీ కృషి చేయడం జరుగుతుందన్నారు. కమిటీ అధ్యక్షుడు అవకాశం కల్పించిన పీలా గోవింద సత్యనారాయణ, గొంతిన శ్రీనివాసరావులకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ముప్పిడి అప్పారావు, జిల్లా సెక్రెటరీ తెలుగుదేశం పార్టీ కొల్లి చిన్న అప్పారావు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తెరపల్లి శ్రీను,నియోజకవర్గ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిల్లి ఆనంద్ కుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెవ్వేటి అప్పలరాజు, నేతాల చిన్న బాబు, పిల్లి సుందర రావు, గొంది పోతురాజు, పిల్లి శ్రీను, అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, టిడిపి నాయకులు నయనం శెట్టి రమణారావు ఉన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పాయకరావుపేట : 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు స్థానిక శాఖ గ్రంధాలయంలో గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా వారోత్సవాలు పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అలాగే పలువురికి సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, మండల విద్యాశాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సై పురుషోత్తం, మూర్తి, రత్నం, రమణ, ఎన్.టి.సీతారామమూర్తి, ఇంచార్జ్ గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారమ్మపాలెం లో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలో బంగారమ్మ పాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .తుని మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి ప్రజలు రావడం జరిగింది. డాక్టర్ విహారి, డాక్టర్ మంగ లక్ష్మిలు వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు బిపి, షుగర్ వంటి ముఖ్య రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. సుమారు 320మంది కి వైద్య పరీక్షలు చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కోటపాడులో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-కే కోటపాడు: ఈనెల 14వ తేదీన ప్రారంభమైన గ్రంథా లయ వారోత్సవాలు 20వ తేదీన మండలంలోని చౌడువాడ శాఖా గ్రంథాలయము నందు ముగిశాయి. 58వ గ్రంథాలయం వారోత్సవాలు భాగంగా వారం రోజులు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన జడ్పీ హైస్కూల్. ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాల అధికారిని ఎం పద్మావతి. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి వెంకటరాజు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

సబ్బవరంలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ వారోత్సవాలు గురువారం ఘనం గా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోకం సూర్యకుమారి, గ్రామ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు ముఖ్యఅతిథిలగా విచ్చేశారు. ఈ సందర్భంగా బోకం సూర్యకుమారి మాట్లాడుతూ గ్రంథాలయం దేవాలయం తో సమానమని, కులం, మతం అనే భేదం లేకుండా అడుగుపెట్టి చోటు గ్రంథాలయమని అన్నారు. దెడ్డం ప్రసాదరావు మాట్లాడుతూ గ్రంథ పఠనాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ వారం రోజులు విద్యార్థిని విద్యార్థులకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఎం జె రవీంద్రబాబు, గ్రంథాలయ అధికారి వి. శిరీష, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని చూచుకొండ విద్యుత్ సబ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఈఈ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.సబ్ స్టేషన్ మరమ్మతులో భాగంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొ న్నారు. చూచుకొండ, పల్లపు ఆనందపురం, కుమారపురం, గణపర్తి, నరేంద్రపురం గ్రామాల వినియోగదారులు సహకరించాలని రామకృష్ణ కోరారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పాయకరావుపేట : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ మండలంలోని రాజవరం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ ప్రతులను ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, ఎజ్జల సత్యనారాయణ, కాకాడ కృష్ణ, చోడిపిల్లి అన్నవరం, వంకా రమణ, గోసల నూకరాజు, ముత్తి తాతారావు, బర్రే త్రినాథ్, వంకా గోపి, వంకా శ్రీను, సూరాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

26న అమరావతిలో జరిగే స్టూడెంట్ అసెంబ్లీకి జశ్వంత్ ఎంపిక

అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో గణపర్తి గ్రామం జీడ్పీ హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న నందరాపు జశ్వంత్ అమరావతి లో ఈ నెల 26న భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జరిగే స్టూడెంట్స్ అసెంబ్లీ(మాక్ అసెంబ్లీ)కు ఎంపికయ్యాడు.ఈ మేరకు విద్యార్థి జశ్వంత్ను యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రస్థాయి స్టూడెంట్ అసెంబ్లీలో పాల్గొనుటకు జశ్వంత్ ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు,మండల జనసేన అధ్యక్షులు టెక్కలి పరశురామ్,జనసేన నాయకులు కాళ్ల చంద్రమోహన్,మాజీ ఎంపీటీసీ మారిశెట్టి వెంకటరమణ,కర్రి వెంకునాయుడు,కాండ్రేగుల వెంకటరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ రోజామణి,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో దత్తత అవగాహన

విశాలాంధ్ర-అనకాపల్లి: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో "దత్తత అవగాహన మాసో త్సవాల్లో" భాగంగా గురువారం రైల్వే స్టేషన్లో దత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ పి.లక్ష్మి మాట్లాడుతూ. చట్టపరంగా దత్తత ఎలా తీసుకోవాలో వివరించారు. 0 నుండి 18 సంవత్సరం లోపు ఉన్న బాల బాలికలకు, అభాగ్యులు, విడువబడిన అనాధలు,ఉన్న వారిని ప్రత్యేకత ఏజెన్సీకి అప్పగించాలని తెలిపారు. అలాగే బాలల హక్కుల గురించి వివరించారు. బాలబాలికలకు ఎటువంటి సమస్యలు ఉన్నా 1098 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీదేవి, లక్ష్మి.డిసిపియు సిబ్బంది కౌన్సిలర్ బాను సామజిక కార్యకర్తలు మంగ, రూప, రమ్య, స్టేషన్ మాస్టర్ కె. రామకృష్ణ , ఆర్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

భ్రమరాంబికా దేవస్థానం చైర్మెన్ ను కలిసిన బీజెవైఎం సతీష్ బృందం

విశాలాంధ్ర-నర్సీపట్నం: శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబికా అమ్మ దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడును బి.జె.వై.యమ్ రాష్ట్ర నాయకులు అడిగర్ల సతీష్ మర్యాద పూర్వక ముగా కలిశారు. శ్రీశైలం క్షేత్రం లో ఉన్న జ్యోతిర్లింగ ద్వాదశ లింగం,మరియు శక్తి పీఠం శ్రీ మల్లికార్జున స్వామి వారి భ్రమరాంబికా అమ్మ వారి దర్శనం కోసం వెళ్ళిన బి.జె.వై.యమ్ రాష్ట్ర నాయకులు అడిగర్ల సతీష్, స్థానిక బలిఘట్టం యువకులు స్వామి వారి దర్శనం అనంతరం బి.జె.పి రాష్ట్ర నాయకులు,శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పి.రమేష్ నాయుడు ని ఆయన అతిథి గృహంలో కలిసి అనకాపల్లి జిల్లా,నర్సీపట్నం బలిఘట్టం గ్రామంలో ఉన్న ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన 17 వ శతాబ్దం నాటి బలి చక్రవర్తి కాలంలో స్వయంగా బ్రహ్మ ప్రతిష్ఠించిన శివాలయం శ్రీ బ్రహ్మలింగేశ్వర స్వామి వారి దేవస్థానం స్థల పురాణం చరిత్ర వివరించి దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ ఆలయం అని ఎన్నో ఏళ్ల నుండి అభివృద్ధికి నోచుకోలేదని ఆలయ అభివృద్ధికి నోచుకోవాలంటే శ్రీశైలం దేవస్థానం దత్తత తీసుకోవాలని, బలిఘట్టం విచ్చేసి శ్రీ బ్రహ్మలింగేశ్వర స్వామి వారినీ దర్శించుకోవాలని చైర్మన్ నీ కోరారు. అనంతరం బలిఘట్టం శ్రీ బ్రహ్మలింగేశ్వర స్వామి వారి చిత్రపటం శేషావస్త్రం తో సత్కరించారు. త్వరలో బలిఘట్టం విచ్చేసి బ్రహ్మలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొంటానని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక పార్లమెంట్,శాసన సభ్యులతో దేవస్థానం దత్తత , అభివృద్ధి విషయం పైన చర్చిస్తానని అన్నారు. బేతా ప్రకాష్, పి.అప్పలనాయుడు,బి.ప్రసాద్ , ఎం.రవి,ఎం.బుజ్జి చైర్మన్ నీ కలిసిన వారిలో ఉన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషిచేయాలి

పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్

విశాలాంధ్ర-సబ్బవరం : మాదక ద్రవ్యాల వల్ల వచ్చే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంలో కొన సాగుతున్న అభ్యుదయ సైకిల్ ర్యాలీ కార్యక్రమం లో భాగంగా మండలంలో స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వద్ద గురువారం జరిగిన అవగాహన సమావేశంలో మాదకద్రవ్యాల హానికర ప్రభావాలు, నివారణ చర్యలపై విస్తృత సమావేశంలో పరవాడ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన యువతను రక్షించేందుకు, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. మాదకద్రవ్యాల విక్రేతలపై ఉక్కుపాదం మోపుతూనే, బాధితులకు మానవతా దృక్పథంతో పునరావాసం కల్పించాలని అన్నారు.మండల ప్రజలు, అధికారులు ర్యాలీని ఘనంగా స్వాగతించారు. అనంతరం స్థానిక గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నుండి మూడు రోడ్ల కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సబ్బవరం మండలంలో విజయవంతంగా ముగిసిన తరువాత, విజయనగరం జిల్లా, కొత్తవలస వైపు ర్యాలీ శక్తివంతంగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో సబ్బవరం ఇన్స్పెక్టర్ జి.రామచంద్రరావు, ఎంపీడీవో పి.పద్మజ, తాసిల్దార్ బి.చిన్నికృష్ణ,ఎంపీపీ సూర్యకుమారి, ఎంఈఓ లు ఎస్.లక్ష్మణరావు, ఎం.జె.రవీంద్రబాబు, గ్రామ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, పోలీసు సిబ్బంది, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, స్థానిక ప్రజలు, సర్పంచులు,ఎంపీటీసీలు, యువత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట: శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా లెప్రసీ వ్యాధి సోకిన వారికి చీరలు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి కన్వీనర్ రమేష్ బాబు, యజ్ఞవల్క శర్మ, రమణ రాజు, సూరపు రాజు, శ్రీనివాసరావు, జగన్నాథ రాజు, సాయి సరోజ, సాయికుమారి, రాధా, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా ఆంధ్రుల అన్నపూర్ణ

డొక్కా సీతమ్మ బయోపిక్ షూటింగ్

రోలుగుంట యువ నాయకుడు గొంది సిద్ధు ఫస్ట్ లుక్ ఆకట్టింపు

విశాలాంధ్ర-రోలుగుంట: ఉషారాణి మూవీస్ నిర్మిస్తున్న 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ' బయోపిక్ షూటింగ్ హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీలో శరవేగంగా జరుగుతోంది. టీ.వి. రవి నారాయణ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బీబీ పట్నం గ్రామానికి చెందిన యువ సినీ నటుడు, వైయస్సార్సీపీ యువ నాయకుడు గొంది సిద్ధు కీలకపాత్రలో నటిస్తున్నాడు. గతంలో కన్నడ సినిమా పరిశ్రమలో తన ప్రతిభతో గుర్తింపు, ప్రఖ్యాతి సంపాదించిన సిద్ధు ఇప్పుడు తెలుగులో కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకుంటున్నాడు. రోలుగుంటలో విలేకరులతో సిద్ధు మాట్లాడుతూ. "ఇలాంటి ప్రతిష్ఠాత్మక బయోపిక్‌లో నటించడం నా జీవితంలో పెద్ద అవకాశం. సినిమా రాజకీయాల్లో రెండింటినీ సమర్థంగా నడిపేందుకు ఇది గొప్ప అవకాశం. నా పాత్ర, నెల్లూరి వజ్రాల వ్యాపారి 'వరహాల శెట్టి', చిత్రంలో ముఖ్యమైనది. ప్రతి సీన్‌ను అర్థం చేసుకుని, శ్రద్ధతో, భావోద్వేగంతో నటిస్తున్నాను. ఫస్ట్ లుక్ చూసిన ప్రేక్షకులు మెచ్చారు, అంచనాలు పెరిగాయి. చిన్న గ్రామం నుండి ఇంత పెద్ద స్థాయి బయోపిక్‌లో నటించడం నా కోసం మాత్రమే కాక, రోలుగుంట ప్రాంతానికి కూడా గర్వకారణం" అని ఆయన తెలిపారు. చిత్ర యూనిట్ తెలిపింది, రామోజీ ఫిల్మ్‌సిటీ భారీ సెట్ల మధ్య షూటింగ్ వేగంగా కొనసాగుతుందని, త్వరలో ఫస్ట్ లుక్ మరియు అధికారిక ప్రచార సామగ్రి విడుదల కానుందని. సినిమాలో సిద్ధు తన నటన, భావప్రాప్తి, ఫస్ట్ లుక్ ద్వారా అన్ని దృష్టులను ఆకర్షిస్తున్నాడు అని సినీ వర్గాలు చెబుతున్నారు.

వాగును మింగేస్తున్న రెడీమిక్స్

- గెడ్డలో కాలుష్య కాంక్రీట్
- కబ్జా వెనుక అధికారులు



విశాలాంధ్ర-పరవాడ: చెరువుల మిగులు నీటిని సాగరానికి చేర్చే సహజ వాగును రెడీమిక్స్ మింగేస్తుంది. రహదారి విస్తరించేందుకు కాలుష్య వ్యర్థ కాంక్రీట్‌ను వాగులో గుట్టలుగా పోస్తున్నారు. దీంతో సహజ వాగు అదృశ్యమయ్యే ప్రమాదమేర్పడింది. పచ్చని పొలాలకు కాలుష్య జలాలు చేరుతున్నాయి. రహదారి విస్తరణ కోసం భూమిలో ఫ్లైయాష్ తో కూడిన కాంక్రీట్‌ను నింపేస్తున్నారు. దీంతో భూమి కాలుష్యమవుతుంది. వాగు సన్నగిల్లిపోతుంది. ఈ కబ్జా వెనుక రియల్ స్కెచ్ ఉందని ఫిర్యాదులున్నప్పటికీ పరవాడ రెవెన్యూ అధికారులు స్పందించ లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి. సహజ వనరులు వాగు, చెరువు, నదులు కబ్జాకు గురైతే రిస్టోర్ చేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కాలుష్య కారక ఫ్లైయాష్ కాంక్రీట్‌తో వాగును పూడ్చి రహదారి నిర్మించడం వెనుక మాజీ ఆర్ఇసిఎస్ డైరెక్టర్ హస్తముందన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. రెడీమిక్స్ సిమ్మెంట్ కాంక్రీట్‌ను రెడీమిక్స్‌గా నిర్మాణ సంస్థలకు సరఫరా చేస్తుంది. మిగిలి ఉన్న కాంక్రీట్‌ను ఇక్కడకు తీసుకొచ్చి గుట్టలుగా పోస్తున్నారు. దీనిపై గతంలో ఫిర్యాదు చేయడంతో గుట్టలను తొలగించేందుకు ప్రయత్నించారు. అయితే వాగును కబ్జాచేసి రహదారి విస్తరణ కోసం యత్నిస్తున్న భూమి బ్రోకర్ మాజీ ఆర్ఇసిఎస్ డైరెక్టర్ దీన్ని అడ్డుకొని వాగు కబ్జాకు ప్రోత్సాహన్ని అందించాడు. ఇప్పుడు పరవాడ సర్వేనెంబర్ 304 వాగును పూర్తిగా కాలుష్య కాంక్రీట్‌తో నింపి రహదారి విస్తరణకు తెగబడ్తున్నారు. దీన్ని అడ్డుకోవల్సిన రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. మంత్రులు, ఎమ్మెల్యేల పేర్లు చెప్పి తప్పించుకోవడం ఇక్కడి రెవెన్యూ అధికారులకు సర్వసాధారణమై పోయింది. అనకాపల్లి జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పైడి ముకుందరావును ఫోన్‌లో సంప్రదించగా రెడీమిక్స్‌కు పిసిబి కన్‌సెంట్ ఫర్ ఆపరేషన్స్ ఉందో లేదో రికార్డులు పరిశీలించి చెబుతామన్నారు. కాలుష్య కారక వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు స్థానిక రైతులు సిద్ధమవుతున్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్, కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన

ట్రాఫిక్ సీఐ సీఐ

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమాలు, కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఆదిత్య డిగ్రీ కాలేజ్ లో గురువారం ట్రాఫిక్ సీఐ ఎం. వెంకటనారాయణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విద్యార్థులకు ట్రాఫిక్ భద్రత పై అవగాహన , ఇటీవల దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలుగురించి కూడా విద్యార్థులకు వివరించి, బాధ్యతాయుత పౌరులుగా ప్రతి ఒక్కరు చట్టాలను గౌరవించాలని సూచించారు.ట్రాఫిక్ ఎస్సై ఎస్. శేషగిరిరావు, కాలేజ్ ప్రిన్సిపాల్ డి. స్వాతి మనోజ్, వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్. వి .మురళీధర్అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

"మా ఊరి వెంకన్న"చిత్రం సూపర్ హిట్

విశాలాంధ్ర-మునగపాక: మునగపాక పరిసర గ్రామాలకు చెందిన ప్రతి ఒక్కరు తప్పక చూడాలిసిన చిత్రం "మా ఊరి వెంకన్న" అని ఈ చిత్రంలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి గొప్పదనంతో పాటు మునగపాక గ్రామం యొక్క చరిత్రను ఈ చిత్రంలో దర్శకుడు కోరుకొండ గోపి కృష్ణ చాలా అద్భుతంగా చూపించరని,ప్రస్తుతం తెలుగు ప్రేక్షకులకు కావాల్సిన కామెడీ,ప్రేమ కథతో పాటు అందరినీ ఆకట్టుకునే సెంటిమెంట్ కూడా ఈ చిత్రంలో ఉందని, ఈ చిత్ర నిర్మాత కోటేశ్వరస్వామి మరియు సినిమా దర్శకుడు కోరుకొండ గోపికృష్ణతో పాటు ఈ చిత్రంలో

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని, తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కర్రి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జనకు మార్గాలని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అనకాపల్లి జిల్లా హాస్పిటల్ డైరెక్టర్ ఉల్లంగిల రమేష్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, నేడు జ్ఞానాన్ని అందిస్తున్నాయన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించు కోవాలని పిలుపు నిచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞానం కూడా అవసరమని, అవి గ్రంథాలయాల ద్వారా సాధ్యపడుతుందని అన్నారు. గ్రంథాలయాధికారి కె.జగన్నాథం వారోత్సవాల వారం రోజుల కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల పాఠశాల లైబ్రేరియన్ కె.మాయాదేవి, గాయత్రి హైస్కూల్ వై .నగేష్, భార్గవి విద్యా మందిర్ కరస్పాండెంట్ డి. రవి, విశ్రాంత గ్రంథపాలకులు జి. మురళీకృష్ణ, ఆర్.కన్నబాబు, డ్రాయింగ్ మాస్టర్ హరినాథ్ ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీలలో పాల్గొన్న జిల్లా పరిషత్ హై స్కూల్ , అంబేద్కర్ గురుకుల పాఠశాల, గాయత్రి హై స్కూల్, భార్గవి విద్యా మందిర్ పాఠశాల విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. సుమారు 60మంది విద్యార్థులు పాల్గొన్నారు.గ్రంథాలయ నిర్వహణ సమర్థవంతంగా నిర్వహిస్తున్న%శీ%దున గ్రంథాలయాధికారి కె . జగన్నాథంను నాయకులు, ఉపాధ్యాయులు, ప్రశంసించి, శాలువాతో సత్కరించారు.

తిమ్మరాజుపేట గ్రామం నుండి కాపులుప్పాడకు చెత్త తరలింపు

విశాలాంధ్ర -మునగపాక: మండలం తిమ్మరాజుపేట గ్రామంలో స్మశానవాటిక వద్ద భారీగా ఉన్న చెత్తను విశాఖపట్నం కాపులుప్పాడకు తరలించారు.చాలా కాలంగా ఇక్కడ గ్రామంలో గల చెత్త పేరుకుపోవడంతో జిల్లా పంచాయతీ అధికారి,ఎంపీడీవో ఆదేశాల మేరకు పంచాయతీ నిధులతో చెత్తను లారీలతో కాపులుప్పాడకు తరలించామని గ్రామ సర్పంచ్ భీమిశెట్టి మంగలక్ష్మి,గ్రామ ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కె.జగన్మోహనరావు, యస్.గౌరీశ్వరరావు, ఎం.కన్నబాబు,జనసేన నాయకుడు డి.భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత సెల్ ఫోన్ వీడండి..

గ్రంథాలయాల్ని సద్వినియోగం చేసుకొండి

మునగపాక సబ్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాదరావు

విశాలాంధ్ర -మునగపాక: యువత సెల్ఫోన్ వీడి గ్రంథాల యాల్ని సద్విని యోగం చేసుకోవాలని మునగపాక సబ్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాదరావు కోరారు.ఈ మేరకు మునగపాక శాఖా గ్రంథాలయంలో గత వారం రోజులపాటు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు గ్రంథాలయాధికారిణి కె.వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వారం రోజులపాటు ఇక్కడ వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్.ఐ ప్రసాదరావు,ఎంఈవో శివనాయుడుల చేతులమీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెంటకోట తులసీరామ్,హెచ్ ఎం.కోటేశ్వరరావు, ఎం.వై రాము,ఎం.వీ సూరిఅప్పారావు,జీవీ సుబ్బలక్ష్మి,సీఆర్పీ బొడ్డేడ కృష్ణ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పై సర్పంచులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ ఎంపీడీవో లోవరాజు అధ్యక్షతన మండలంలో ఉన్న సర్పంచులకు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లకు పరిసరాల పరిశుభ్రత పారిశుధ్యం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో లోవరాజు మాట్లాడుతూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రామాల్లో పర్యావరణాన్ని మెరుగుపరచడం, ప్రజల జీవన నాణ్యతను పెంచడం మరియు పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి వ్యర్థాలను తగ్గించి గ్రామంలో ఎక్కడ కూడా మురుగునీరు లేకుండా చూడాలని మురుగు నీటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని హోమ్ కంపోస్టింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించి పాడైపోయిన ఆహారపదార్థాలు, వంట చేసేటప్పుడు కట్ చేసిన మిగులు వ్యర్థాలు, కుళ్ళి పోయిన కూరగాయలు, పండ్లు లాంటి తడిచెత్త ఒక బుట్టలో, చిత్తు కాగితాలు, పాలప్యాకెట్స్, బాటిల్స్, షాంపూ బాటిల్స్, ఊడ్చిన దుమ్ము లాంటి పొడిచెత్త ఒక బుట్టలో వేరవేరుగా వేస్తూ రెండు రోజుల కి గ్రామ పంచయతీ శానిటేషన్ సిబ్బందికి తీసుకువచ్చే బండ్లలో వెయ్యాలని చెత్త బుట్టలను కేవలం చెత్త వేయడానికి వినియోగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని బహిరంగ మలవిసర్జన చేయకూడదని మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో గురువారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై కె.సంతోష్ కుమార్, ఏ.ఎం. ఏ. ఎల్ కళాశాల విశ్రాంత రసాయన శాస్త్ర అధ్యాపకులు కె. రామ్మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. నేటి ఇంటర్నెట్ యుగంలో విద్యార్థులలో ఉన్నత జ్ఞానం పెంపొందించడంలో పుస్తకాల ప్రాముఖ్యతను వివరించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి. స్వాతి మనోజ్ కుమార్ మాట్లాడుతూ. నవంబర్ 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను, చిత్రలేఖన పోటీలను , పుస్తక ప్రదర్శనను నిర్వహించామని, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్.వి మురళీధర్ , కళాశాల లైబ్రేరియన్ బి. నారాయణ రావు, అధ్యాపక సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

రైతన్నలకు అండగా కూటమి సర్కార్

రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ

విశాలాంధ్ర-మునగపాక: రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని యలమంచిలి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు.మండల కేంద్రమైన మునగపాక టీడీపీ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ రెండో విడత విడుదల చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి చెరకు రసంతో అభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లకు నియోజకవర్గ రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.రైతు జీవితానికి నమ్మకంగా నిలిచింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెచ్చిన అన్నదాత సుఖీభవ పథకం అని,జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతుల సంక్షేమం కేవలం ఓటు రాజకీయాలకే పరిమితం అయిందని,కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగమైన అన్నదాత సుఖీభవ హామీని నెరవేర్చేందుకు 2025 సంవత్సరం ఆగస్టు 2వ తేదీన తొలి విడత నిధులు రైతు ఖాతాలో జమ చేశారన్నారుఅన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల 2వ విడత 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో 3,135 కోట్ల సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని,ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా 2000 మరియు రాష్ట్ర ప్రభుత్వం వాటా 5000 చొప్పున మొత్తం 7000 రూపాయలు జమ చేసిందని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం,శ్రీకాళహస్తి డైరెక్టర్ బీలా స్రవంతి,పిఎస్ఎస్ అధ్యక్షులు విల్లూరి నూక నరసింగరావు,కాండ్రేగుల శంకర్,మాజీ వైస్ ఎంపీపీ ఉల్లింగల గోవిందు,సూరిశెట్టి అప్పలనాయుడు, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ,దాడి గంగాజీ,దొడ్డి కృష్ణ,లాలం రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో ముగిసిన అన్న సమారాధన

విశాలాంధ్ర -మునగపాక: మండలంలో వెంకటాపురం గ్రామంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం 30 రోజులు రోజుకు 1000 మంది చొప్పున నిత్య అన్న సమారాధన కార్యక్రమం జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే.అందులో భాగంగా గురువారం ముగింపు రోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫార్మాసిటీ రక్షిత కంపెనీ ఎండి చందన ఆంజనేయ పట్టాభి రామేశ్వరరావు మాట్లాడుతూ నెల రోజులు పాటు,రోజుకు 1000 మంది చొప్పున అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీని అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వీఆర్ఓ సంఘం నాయకులు బొమ్మిరెడ్డిపల్లి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ బొమ్మిరెడ్డిపల్లి సాయి వజ్రం,పాల సంఘం అధ్యక్షుడు సుందరపు వెంకట కాసుల బాబు,బుద్ధరాజు మాధవ వర్మ ,గనిరెడ్డి శ్రీనివాసరావు పండూరి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన క్రిమినల్ చట్టాలపై స్పష్టత అవసరం

ఎస్ఐ రామకృష్ణారావు

విశాలాంధ్ర-రోలుగుంట: రోలు గుంట గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో గురువారం నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.రామకృష్ణారావు నూతన చట్టాల్లో చోటుచేసుకున్న కీలక మార్పులు, యువత తప్పనిసరిగా తెలుసుకోవలసిన న్యాయపరమైన అంశాలను విద్యార్థులకు వివరించారు. సమాజ మార్పులకు అనుగుణంగా చట్టాలు కూడా అభివృద్ధి చెందుతాయని, ముఖ్యంగా సైబర్ నేరాలు, మహిళల భద్రత, ప్రజా శాంతి భద్రత వంటి విభాగాల్లో కఠిన నిబంధనలు అమలవుతున్నాయని తెలిపారు. తెలియక జరిగే చిన్నపాటి చర్యలు కూడా నేరాలుగా పరిగణించబడే సందర్భాలు ఉండటంతో న్యాయ అవగాహన ప్రతి విద్యార్థికి అవసరమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ అప్పలరాజు, వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు, ఉపాధ్యాయులు సత్తిబాబు, శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులను చట్టజ్ఞానం పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు.

కార్మికులకు నియామక పత్రాలు ....

కార్మిక శాఖ అధికారి సూర్యనారాయణ

విశాలాంధ్ర -చోడవరం : చోడవరం పాత బస్టాండ్ లో గల ఇండియన్ ఆయిల్ బంక్ లో పనిచేస్తున్న కార్మికులకు గురువారం కార్మిక శాఖ అధికారి పి.సూర్యనారాయణ చే నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రైవేటు దుకాణాలు, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న కార్మికులకు నియామక పత్రాలు అందజేసి, కనీస వేతనాలు ఇవ్వాలని అదేశించారు. చోడవరం సహాయ కార్మిక శాఖాధికారి పరిధిలో గల సబ్బవరం, దేవరాపల్లి, కె. కోటపాడు, వి. మాడుగుల, రావికమతము, చీడి కాడ, బుచ్చియ్యపేట మండలం లో గల దుకాణముల యజమానులకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. దుకాణాల వద్ద పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనములు చట్టం క్రింద జీతములు, ఉద్యోగ భద్రత, నియమిత పని వేళలు కల్పించాలని ప్రైవేట్ దుకాణ యజమానులకు సూచించారు. కార్యక్రమంలో సహాయ కార్మిక శాఖ అధికారి తో పాటు చోడవరం ఐటీసీ పెట్రోల్ బంక్ యజమాని కె. ఎస్.ఎన్. మూర్తి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆద్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-అనకాపల్లి: మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సమన్వయకర్త మలసాల భరత్కుమార్ ఆద్వర్యంలో స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశ్లేష స్పందన లభించింది ప్రజలు, విద్యార్థు లు స్వతంత్రంగా వచ్చి సంతకాల సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలియపరిచారు. భరత్కుమార్ మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేస్తే ఇప్పుడు అవన్నీ కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి తరువాత ప్రైవేటీకరణ చేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాస్ రూమ్ లో ట్యాబ్లు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే కూటమి ప్రభుత్వం అవన్నీ కూడా నిర్వీర్యం చేసిందని అన్నారు. అనంతరం బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరించిన తర్వాత గవర్నర్ ను కలిసి పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని గవర్నర్ కి వివరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బిశెట్టి సత్యవతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దంతులూరు దిలీప్ కుమార్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి మలశాల కుమార్ రాజా, కార్పొరేటర్ మందపాటి సునీత, కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి, ఎంపీపీ గొర్ల సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్, యువజన అధ్యక్షుడు జాజుల రమేష్,యువజన విభాగం మాజీ అధ్యక్షులు ఉగ్గిన అప్పారావు, మాజీ గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, కే యం నాయుడు, బొడ్డేడ లక్ష్మి నరసింహారావు తదితర మహిళా కార్యకర్తలు వైసిపి నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



విశాలాంధ్ర-వి. మాడుగుల: మాడుగుల శాఖా గ్రంథాలయం లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి యడ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ ముగింపు కార్యక్రమంలో సర్పంచ్ యడ్ల కళావతి, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనాదు శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి నాయుడు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకై

మిల్లర్లు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లాలో వరికోతలు ప్రారంభమైనందున రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి తెలిపారు. గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ తమ చాంభర్ లో పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన ఖరీఫ్ 2025-26 లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్లు అందరు కూడా ఈ- బ్యాంక్ గ్యారంటీలను పౌర సరఫరాల శాఖకు వెంటనే సమర్పించాలని మరియు నాణ్యమైన ధాన్యం సంచులను సిద్ధం చేసుకోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించాలన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సీజన్ కోసం తీసుకోవాల్సిన ఏర్పాట్లు, సమన్వయం మరియు మిల్లింగ్ ప్రక్రియపై చర్చించారు. అదే విధంగా రైతు సేవా కేంద్రాల నుంచి ఇండెంట్ అందిన వెంటనే మిల్లర్లు నాణ్యమైన సంచులు మాత్రమే వారికి అందజేయాలన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం సేకరణ సమయంలో రైసు మిల్లర్ల వద్ద ఉన్న మాయిస్చర్ మీటర్లను ఉపయోగించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా జరపాలన్నారు. రైస్ మిల్లుల్లో కూడా మాయిస్చర్ మీటర్లు ఉన్నందున తేమ శాతం విషయంలో గాని నాణ్యతా ప్రమాణాలలో గాని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైస్ మిల్లర్లు, అధికారులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది సమన్వంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మూర్తి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ పి.జయంతి, రైసు మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రతిభా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయబడ్డాయి. జడ్పీ హైస్కూల్ హెడ్ మాస్టర్ శేషగిరిరావు విద్యార్థులను గ్రంథాలయ వినియోగంపై మార్గనిర్దేశం చేశారు. గ్రంథాలయ అధికారి ఎన్. రాజుబాబు "మంచి పుస్తకం మంచి స్నేహితుడు వంటిదని, పాఠ్యపుస్తకాలతో పాటు సాహితీ, విజ్ఞానపరమైన పుస్తకాలు చదివే అలవాటు పెట్టుకోవాలి" అన్నారు. అలాగే, చిన్న వయసులోనే కథలు, బాల గేయాలు రాయడం అలవాటుగా చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో స్థానిక అధికారులు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఎన్ రోడ్డు గోతిలో దిగబడిన లారీ..

తక్షణ మరమ్మతులకు సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర -రోలుగుంట: రోలుగుంట మండల కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్ సమీపంలో గురువారం ఉదయం ఒక లారీ గొయ్యిలో దిగబడింది. స్థానికులు జేసీబీ సహాయంతో లారీని బయటకు తీయడానికి ప్రయత్నించినప్పటికీ, ప్రారంభంలో ఫలితం రాలేదు. ఈ కారణంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వాహనాలను మరల దారి మార్చారు. చివరకు, పోలీసుల పర్యవేక్షణలో జేసిబీ సహాయంతో లారీను రోడ్డు నుంచి బయటకు తీశారు. సీపీఎం నాయకులు ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బి.ఎన్ రోడ్డుపై ఉన్న గొయ్యిలను వెంటనే కప్పాలని, అధికారులు ఎమ్మెల్యే, ఎంపీ హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని వారు ఆరోపించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు, సీపీఎం నాయకులు పాంగి చంద్రయ్య తదితరులు రోడ్డు పరిస్థితి ప్రయాణికులకు ప్రతిరోజూ ప్రమాదాలకు దారి తీస్తున్నట్లు హెచ్చరించారు. నేతల ప్రకారం, అధిక వర్షాల కారణంగా రోడ్డు మరల నాశనం అయ్యింది మరియు గత మూడు నెలలలో కొంతమాత్రం మాత్రమే గొయ్యిలు కప్పబడ్డాయి. ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రసవ కేంద్రాలకు వెళ్లే నర్సింగ్ వాహనాలు మరియు అత్యవసర వాహనాలు సురక్షితంగా రోడ్డు ఉపయోగించగలవలసిన అవసరం ఉన్నందున, రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది.

మాజీ ఎమ్మెల్యే గణేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొడ్డేడ



విశాలాంధ్ర-మునగపాక: నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ హాజరై మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.బొడ్డేడ ప్రసాద్ వెంట ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు,రాజు ఉన్నారు.

గ్రంథాలయాలు ద్వారా ఉన్నత స్థాయికి ...

విశాలాంధ్ర , అచ్యుతాపురం : స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బహుమతి ప్రధానోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు . ముఖ్య అతిథులుగా ఎంపీడీవో బి చిన్నారావు పాల్గొని మాట్లాడారు . చిన్ననాటి నుండే గ్రంథాలయాలకు వెళ్లి మంచి పుస్తకాలు చదవడం ద్వారా మానసిక వికాసం , మంచి పరిజ్ఞానం పొంది ఉన్నత స్థాయికి చేరుకోవచ్చున్నారు . కావలసిన పుస్తకం కోసం సందర్శిస్తే అనేక అమూల్యమైన పుస్తకాలు తారసపడతాయన్నారు . ఎం ఈ ఓ సి ఆర్ కే దేవరాయలు మాట్లాడుతూ ప్రపంచ మేధావులు కూడా గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు . వారోత్సవాలలో వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరూ పట్టు విడవకుండా ఇంకా మంచి పోటీలలో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు . ఈ కార్యక్రమంలో అచ్యుత విద్యాసంస్థల అధినేత పి శ్రీశేషగిరిరావు , రిటైర్డ్ హెచ్ఎం కుసుమకుమారి పాల్గొని వివిధ పోటీల విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు . సిఆర్ పి లు రాజారావు గ్రంథాలయాధికారి ఎల్వి రమణ , తిమ్మరాజుపేట గ్రంథాలయాధికారి కోటేశ్వరరావు , శివకృష్ణ రాజేష్ వివిధ పాఠశాలల విద్యార్థులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

జర్నలిస్టులు అక్రిడేషన్ లకు నవంబర్ 30 లోగా దరఖాస్తు చేసుకోండి

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి రమణ



విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: అక్రిడేషన్లు కొరకు జర్నలిస్టులు ముందుగా వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా మంజూరు చేయబోయే అక్రిడేషన్లుకు సంబంధించి 2026 - 27 సంవత్సరాల కొరకు జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తమ వ్యక్తిగత రిజిస్ట్రేషన్లు %ఎవంఖుతీవశ్రీఖఅశీఅం.ఖజూ.స్త్రశీజ.ఱఅ/ఎవంఖు% వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ లోకి వెళ్లి తమ వ్యక్తిగత వివరాలను నింపడం ద్వారా మీ వ్యక్తిగత రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవలసి ఉంటుందని పేర్కొన్నారు.రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన వారు తాము పనిచేసే మీడియాకు సంబంధించి ఆర్గనైజేషన్, తదితర పూర్తి వివరాలను అప్లోడ్ చేయవలసి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా ఈ నెల 30వ తేదీలోగా పూర్తిచేసుకోవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు. మీడియా ప్రతినిధులు దీన్ని గమనించి త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకొని, కొత్త అక్రిడేషన్ కొరకు దరఖాస్తులు ఆన్లైన్ లో పూరించి ఆ కాపీ నీ జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో అందజేయవలసినదిగా కోరారు. ఎంపానల్డ్ కాని స్థానిక పత్రికలు వారికి సంబంధించిన డాక్యుమెంట్లను పెన్ డ్రైవ్ లో పొందుపరచి, దానితోపాటు జిరాక్స్ ప్రతులను డి ఐ పి ఆర్ ఓ కార్యాలయంలో అందజేయవలసినదిగా కోరారు.